నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం 12 అక్టోబర్ 2023 www.navatelangana.com

ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని ఎంపీడీవోకు వినతి



హన్వాడ : ఉపాధిహామీని రక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో ధనుంజయ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మన్నపురం రాములు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు కేటాయింపు తగ్గింపు ఉపసం హరించుకోవాలని డిమా ండ్ చేశారు. పని ప్రదేశంలో ఆన్లైన్లో హాజరు నమోదు ఆపాలని, ఆధార్ ప్రాతిపదికన కూలీ డబ్బుల చెల్లి ంపు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు , అంజయ్య , ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



మహబూబ్ నగర్ : బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం బీసీ సమాజ్ మహబూబ్‌నగర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ నియమించారు. బీసీ సమాజ్ మహబుబ్ నగర్ జిల్లా కో కన్వీనర్లుగా ఆర్ సత్యం, రాజేంద్ర గౌడ్ దేవరకద్ర నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గా బి. శేఖర్, మక్తల్ నియోజకవర్గ బీసీ సమాజ్ యూత్ కన్వీనర్ గా శ్యామ్ సుందర్ సాగర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా నూతన కార్యవర్గం పనిచేయాలని, బీసీలను అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సత్యం, సభ్యులు రాజు,వెంకటేష్, బుచన్న, శేఖర్ పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదలకు ..
95 మార్కులకే పోలీస్‌జాబ్

- జీవో 46తో.. హైదరాబాద్‌లో 56 మార్కులకే ఉద్యోగం
- 27మార్కులు వచ్చినా..బీసీ (డీ) వారికి నో ఛాన్స్
- మహబూబ్‌నగర్ జిల్లాలో ఇద్దరు ఆత్మహత్య
- గురుకుల గ్రూపు-4 వెళ్లిన వారి స్తానంలో అవకాశం కల్పించాలి





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కానిస్టేబుల్ ఉద్యోగాలకు జరిగిన పరీక్షల్లో 127 మార్కులు సాధించిన బీసీ (డీ) విద్యార్థికి ఉద్యోగం రాలేదు. అగ్రవర్ణ పేదలకు 95 మార్కులకే ఉద్యోగం వచ్చింది. 46 జీవో కారణంగా హైదరాబాద్‌లో 56 మార్కులే జాబ్ వచ్చింది. రిజర్వేషన్‌లలో పాదర్శకత లేకపోవడంతో మొదటి నుంచి 46 జీవోతో జరిగే నష్టంపై నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నా... ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో పోటీ పరీక్షల కోసం వ్యయ ప్రయాసాల కోర్చి చదివిన వారికి నిరాశే ఎదురైంది. ఉద్యోగం లేదన్న కార ణంగా గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇద్దరు యువ కులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని పలు యువజన, విద్యార్థి సంఘాలు కోరుతు న్నాయి. గ్రూపు -4 , గురుకాలలకు వెళ్లే వారి స్తాన ంలో మార్కుల ఆధారంగా కానిస్టేబుల్ పోస్టులను బర్తీ చేయాలని వారు కోరుతున్నారు. ఇటీవల వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ పలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ వారికి (అగ్రవర్ణ పేదలు) 95 మార్కులకే కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. 127 మార్కులు వచ్చినా బీసీ(డీ) వారికి ఉద్యోగం రాలేదు. 116 మార్కులు వచ్చిన బీసీ (ఎ) చాకలి, మంగళి వారికి ఉద్యోగం రాలేదు. జీఓ నెంబరు 46 ఇడబ్ల్యూఎస్‌తో ఎస్సీ , ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు కట్ ఆఫ్ బాగా పెరిగింది. సంవత్సరాల తరబడి లక్షలు ఖర్చు పెట్టి పోటీ పరీక్షలకు సిద్ధమైన వారికి పలితాలు చూసి నివ్వెర పోతున్నారు. పోలీస్ ఉద్యోగం రాలేదన్న కారణంతో జోగులాంబ గద్వాల జిల్లా దరూరు మండల కేంద్రంలో శుక్రవారం దేహార్దున్ (25) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే రోజు మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం షెక్‌పల్లి తండాకు చెందిన రమేష్‌నాయక్ (27) ఉరేసుకొని మృతి చెందారు. ఇలాంటి మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఖాళీలు 16604 ఉన్నాయి. ఇందులో 12866 మంది పురుషులు, 2884 స్త్రీలను ఎంపిక చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సివిల్ 141 కాగా ఎఆర్ 61 మందిని బర్తీ చేశారు. నాగర్ కర్నూల్‌లో సివిల్ 142, ఎఆర్ 53, వనపర్తి సివిల్ 95, ఎఆర్ 36, గద్వాల సివిల్ 83, ఎఆర్ 34, నారాయణపేట సివిల్ 62కాగా ఏఆర్ 36 మందిని బర్తీ చేశారు. పోలీస్ కానిస్టెబుల్ బర్తీ తర్వాత ఏపీపీఎస్‌సి, గ్రూపు -4 పోస్టులను సైతం బర్తీ చేయనున్నారు. పోలీసు కానిస్టేబుల్ పోస్టుల్లో బర్తీ అయిన వారు సైతం గ్రూపు -4, గురుకులంలో చేరుతారు. ఇలా చేరిన వారి స్థానంలో తిరిగి కానిస్టేబుల్ పోటీ పరీక్షల్లో అర్హత సంపాధించిన వారిని బర్తీ చేయాలని పలు యువజన సంఘాల వారు కోరుతున్నారు. గ్రూపు -4, గురుకులాల బర్తీ ఖాళీగా ఏర్పడిన పోలీసు జాబ్‌లను వెనక్కి పంపకుండా బర్తీ చేస్తే.. నిరుద్యోగులకు ఊరట కల్గుతుందని పలువురు కోరుతున్నారు.

రెండేళ్లుగా ప్రిపేరయ్యా..

నేను పాలమూరు యూనివర్సిటీలో బీ ఫార్మసీ పూర్తి చేశా. ౦డేళ్లుగా పోటీ పరీక్షలకు లక్షలు ఖర్చుచేసి చదివా. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో పాటు 46 జీఓ మా బతుకులను ఆగం చేసింది. ముఖ్యంగా ముదిరాజులు తె లు గు సమాజిక వర్గానికి 225 మా ర్కులు వచ్చినా కాని స్టే బుల్‌గా అవకాశంరాలేదు. నియామకాలు పారదర్శకంగా ఉండాలి.

- ఆంజనేయులు, నిరుద్యోగి, మహబూబ్‌నగర్

నియామకాలలో పారదర్శకత పాటించాలి..



ప్రభుత్వం ఖాళీ పోస్టుల నియామకాల విషయంలో పారదర్శకత పాటించడం లేదు. ముఖ్యంగా 46 జీఓతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల యువత బాగా నష్టపోయారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషను ఇవ్వడంలో ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేదు. కాని వారి జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యత ఇవ్వాలి. ఇప్పుడు బర్తీ చేయబోయే గురుకుల, గ్రూపు -4 పోస్టుల తర్వాత ఖాళీ అయిన పోలీసు స్థానంలో మిగితా వారిని బర్తీ చేయాలి.

- ప్రవీణ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్ జిల్లా

మాట తప్పడు... మడమ తిప్పడు

- పండు వృద్ధురాలికి సొంతింటి కల సాకారం
- ప్రజలు కోరుకునే నాయకుడు
- అంతర్జాతీయ ఖ్యాతిగడించి అమెరికాను వదలి ఇండియాకు
- ప్రజల కోసం అహర్నిశలుగా పనిచేస్తా....
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కల్వకుర్తి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మాట తప్పడు.. మడమ తిప్పడు.. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా .. అంతర్జాతీయ ఖ్యాతిగడించిన అమెరికాను వదలి సొంతగడ్డకు వచ్చారు. ఐక్యత పౌండేషన్ ద్వారా అనేక మందికి సేవలందించారు. అందులో బాగంగా బుధవారం కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలోని ఓ వృద్ధురాలికి సొంత డబ్బులు ఖర్చు చేసి సొంతింటిని నిర్మించి ఇచ్చారు. గతంలో కడ్తాల్ మండల పరిధిలోనూ... ఓ చెంచు కుటుంబానికి ఇదే తరహాలో ఇంటిని నిర్మించి ఇచ్చారు. ఓ పరిపక్వత కల్గిన నాయకుడిగా అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో అయినా విలువయిన సలహాలు, సూచనలు ఇచ్చి అభివృద్ధికి దోహదం చేసే సత్తా ఉంది. అమెరికా నుంచి వచ్చే ముందు ఆయనకు వీడ్కోలు సమా వేశంలోనే అవినీతి లేని రాజకీయాలు చేయాలంటూ.. ఆయనకు దీవెనలు ఇచ్చి ఇక్కడికి సాగనంపారు. అమెరికాలోని ఎన్ఆర్ఐలు చెప్పినట్లుగానే ఆయన ఈ ప్రాంత రాజకీయాలలో ప్రముఖపాత్ర పోషిస్తున్నారు. గ్రామాలలో పాఠశాలలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వీధి రోడ్లు, ఉద్యోగాలకు ప్రిపేరయ్యే వారికి ఉచిత శిక్షణ, భోజనంతో పాటు బట్టలు, బూట్లు తధితర వాటిని అందించారు. రెండేళ్ల కాలంలోనే 30 కోట్ల ఖర్చుతో కల్వకుర్తి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు ఆయన వచ్చి ప్రజలను కలిసి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ముఖ్యంగా శిథిలావస్థలోనే అనేక దేవాలయాల పునరుద్ధరణతో పాటు తండాల అబివృద్ధికి ఆయన శత విధాల ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నుంచి టికెట్ వస్తుందని ఆశించారు. తీరా చూస్తే... ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశం కల్పించారు. దీంతో సుంకిరెడ్డి శిబిరం నిర్ఘాంతపోయింది. ఎమ్మెల్సీ సీటు ఇచ్చి గౌరవిస్తామని చెప్పినా ఆయన ససేమిరా అంటున్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు తన రాజకీయ నిర్ణయం ఉంటుదని చెబుతున్నారు. ఈ ప్రాంతానికి సేవ చేసే బాగ్యం కల్పించాలని కోరుతున్నారు.

ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్‌ని ఓడిస్తాం

- మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల తప్పుడు అఫిడవిట్ పై కాంగ్రెస్ పార్టీ 5 సంవత్సరాలుగా పోరాటం చేసి కేసును కోర్టు కొట్టేసిన, ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని మాజీ ఎమ్మెల్యే ఆనం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాల ప్రచారంలో భాగంగా పట్టణంలో వివిధ వార్డులో ప్రచారం చేసి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలోని ప్రజలు ప్రజా ఉద్యమకారులు భయాన్ని వీడాలని ఎన్నికల కోడ్ శ్రీరామరక్షగా నిలుస్తుందని తెలిపారు. ఇక నియోజకవర్గంలో ఎవరిపై వేధింపులు బెది రింపులు అక్రమ కేసులు ఉండవని అందరు ప్రశాంతంగా బతికే రోజులు వచ్చాయని తెలిపారు. పట్టణంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఏ బస్తీలలో డ్రైనేజీలు వీధిలైట్లు కూడా లేవని వారు అన్నారు. మోకాళ్లకు మేకప్పు లేసి వేదికలపై ప్రదర్శించినట్లుగా బీఆర్ఎస్ అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ పాత పాలమూరు 25వ వార్డు లో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు గ్యారెంటీల ఇంటింటీ ప్రచారంలో పాల్గొన కాంగ్రెస్ నాయకులు, మహబూబ్ నగర్ మాజీ శాసన సభ్యులు లియెన్నం శ్రీనివాస్ రెడ్డి గారులి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ సిరాజ్ ఖాద్రి పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ గారు,జిల్లా మీడియా ఇంచార్జ్ బెనాహర్ గారు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జేసీఆర్, మహబూబ్ నగర్ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజమత్ , బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, టౌన్ మైనార్టీ చైర్మన్ జహీర్ , ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు, మహబూబ్ నగర్ అసెంబ్లీ సెక్రెటరీ నరేష్ , మాజీ కౌన్సిలర్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయతీకి చెందిన సభావట్ జంకు బాయి(85) ఆకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలియజే యడం జరిగింది.వారి మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటి ంచారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5000/-ల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాంది నర్సింహ నాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రంజిత్, రవి, భీక్య, నార్య, నరేష్, లకు, గోపాల్,రెడ్యా, రా ములు, బద్రు, పీర్యా, మోహన్, రమేష్, అగ్గిన్న, బాల్కోటి, దేవ్య, శివ, సర్పంచ్ తనయుడు శ్రీనివాస్ నాయక్, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

- వ్య కా సం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్ విమర్శించారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లోని సీఐటీయు జిల్లా కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్ కడియాల మోహన్ లు. మాట్లాడుతూ ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలను చేపట్టింది దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 15 కోట్ల కుటుంబాలలోని జాబ్ కార్డుదారు లకు నగదు రహిత చెల్లింపులు పేరుతో కూలీల బ్యాంకు ఎకౌంటు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పని జాబ్ కార్డు లను యాప్ ద్వారా అనుసంధానం చేయాలని రాష్ట్రాలకు డైరెక్షన్ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుందన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమే నని ఆరోపించారు. బ్యాంక్ అకౌంటు లేని ఆదివాసి గిరిజన ప్రాంతాలు గ్రామీణ రిమోట్ ప్రాంతాలు లో ఉన్న పేదలు బ్యాంకులు అందుబాటులో లేకపోవడం వలన ఉపాధి జాబ్ కార్డు ఉన్నా కూడా పనికి దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు . పనిచేసిన కూలీలకు బ్యాంక్ ఎకౌంటు లేకపోవడం వలన వేతనాలు కేంద్ర ప్రభుత్వం వేయడం లేదన్నారు. గత సంవత్సరం చేసిన పనికి నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదని ఆరోపించారు. ఉపాధి పనికి వెళ్లిన ప్రభుత్వం డబ్బులు ఇవ్వదు అనే అభద్రతాభావం లోకి పేదలు కేంద్ర ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. కూలీలే తమంతట తాము ఉపాధి పనికి దూరమయ్యేటట్లుగా కేంద్ర ప్రభుత్వ చర్యకు పాల్పడిందని ఎద్దేవా చేశారు. ఇది జాబ్ కార్డు కలిగిన పేదలందరికీ ప్రభుత్వమే పని చూపించాలి అనే బాధ్యత నుంచి తప్పుకునే కుట్రలో భాగమేనని అన్నారు. దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గత సంవత్సరం 93 వేల కొట్లున్న బడ్జెట్ ను 63 వేల కోట్లు రూపాయలకు కుదించి కూలీల నోట్లో మట్టి కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్యూబిక్ మీటర్ల కొలతల ఆధారంగా వేతనాలు చెల్లింపు చర్యలకు పూనుకున్నద ని ఫలితంగా అడిగిన వారందరికీ పనిని ప్రభుత్వం చూపలేకపోతున్న దన్నారు. రోజు మొత్తం పనిచేసిన వేతనాల్లో భారీ కోత విధిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం రోజు కూలి రూ.272లు చెల్లించాల్సి ఉండగా తెలంగాణ రాష్ట్రంలో రూ.120లకు మించి కూలి చెల్లించడం లేదన్నారు. చేసిన పనికి వా రం రోజుల్లో వేతనాలు చెల్లించాలని నిబంధన ఎక్కడ అమలు కావడం లేదని పాలకులను ప్రశ్నించారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. కొత్తగా పేర్లను చేర్చడం లేదని, వికలాంగులు, వితంతువులు, ఎస్సీ, ఎస్టి తరగతులకు ప్రత్యేక పనులు పెట్టాలని చట్టం సూచించిన డైరెక్షన్ ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదని విమర్శించారు. ఎస్సీ , ఎస్టీల బీడు భూముల లెవలింగు, కాలవల నిర్మాణం, చౌడు భూములకు ఒండ్రు మట్టి తోలకం, పచ్చిక బైళ్ల పెంపకం వంటి పనులను చిన్న సన్నకారు రైతుల భూముల అభివృద్ధి పనులను పెట్టడానికి పాలకులు సిద్ధపడటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకటపురాం హన్మంతు నాయకులు భగవంతు కురుమూర్తి యాదయ్య మైబస్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టాన్ని..

పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షులు పీ జగన్


జడ్చర్ల : ఉపాధి హామీ చట్టాన్ని దేశవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో అధికారిణీ ఉమాదేవి గారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి %చీక్మజు+ూ% మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పేదలకు దక్కకుండా ఈ యొక్క చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు పూనుకున్నదని ఆయన మాట్లాడారు. 1. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ను పెంచాలి 2. పని ప్రదేశాల్లో ఆన్లైన్ హాజరు విధానాన్ని వెనక్కి తీసుకోవాలి 3. ఆధార్ ప్రాతిపదికన కూలి డబ్బులను చెల్లించే విధానాన్ని ఉపసంహరించుకోవాలి 4. జాబ్ కార్డుల తొలగింపు విధానాన్ని వెనక్కి తీసుకొని కొత్త జాబ్ కార్డులను ఇవ్వాలి5. ఉపాధి పనులు జరిగే చోట డ్రోన్ కెమెరాల సిస్రటంను రద్దు చేయాలి ఇలాంటి డిమాండ్లతో గ్రామీణ పేదల వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా తీసివేసే కుట్రకు పూనుకుందని ఇటువంటి బిజెపి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశ రాష్ట్రవ్యాప్తంగా ఇట్టి కార్యక్రమం తీసుకోవడం జరిగిందని ఆయన మాట్లాడడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి యాదయ్య మండల ఉపాధ్యక్షులు సాయిలు, బాలనాగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

ఉపాధి హామీ పరిరక్షణకు
బీజేపీ హటావో నరేగా బచావో ఉద్యమం



హన్వాడ : దేశంలో కోట్లాదిమంది కూలీల ఆకలి తీరుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి కొట్టడానికి నరేగా సంఘర్ష మోర్చా ఆధ్వర్యంలో ఉపాధి హామీ పరిరక్షణకు బీజేపీ హటావో నరేగా బచావో అనే కార్యక్రమాన్ని తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ నాగన్న మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మూడు నాలుగు ఐదు తేదీలలో ఢిల్లీలో ఉపాధి హామీ పథకం ఆహార భద్రతపై జాతీయ సదస్సు నిర్వహించామని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఎం వెంకటయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం బడ్జెట్లో నిధులు తగ్గించడంతో కూలీలకు పని దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 52 లక్షల 92,000 కుటుంబాలకు ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని అన్నారు అందులో ఒక కోటి 11,44 కోట్ల మంది కూలీ లు ఉన్నారన్నారు. 28 డియాక్టివేటివ్ కుటుంబాలు కాగా 60 వేల 77 లక్షల కుటుంబాలు జాబ్ కార్డులను తొలగించారని వాపోయారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 14790 కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని దొరికి ందని అన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి వ్యక్తికి వ్యక్తిగత జాబ్ కార్డు ఇవ్వాలని ,ఉపాధి హామీలు 100 రోజుల పని నుంచి 200 రోజులకు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడేందుకు ఉపాధి హామీ పరిరక్షణకై రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజుకు రెండుసార్లు ఆన్లైన్ హాజరు పేరుతో అమలు చేస్తున్న నేషనల్ మొబైల్ మానిటరింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మహిళా జిల్లా కార్యదర్శి స్వాతి, మల్లేష్ , నాయకులు అచ్చన్న , గ్రామ కమిటీ అధ్యక్షులు కేశవులు ,కార్యదర్శి పార్వతమ్మ , ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం



మహమ్మదాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే. నారాయణ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కార్డులను గడపగడపకు వెళ్లి ప్రచారంలో భాగంగా బుధవారం గాదిర్యాల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు, రాష్ట్రంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు రూ.5 లక్షల రూపాయలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలముకుందం, గోపాల్ రెడ్డి, గండిటి చంద్రయ్య, బుడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

- జాతీయ అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్

వంగూరు : రాష్ట్రంలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు గొడుగు మల్లేష్ యాదవ్ వంగూరు బీసీ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలవేసి గెలవలాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బీసీల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు జెండాలు మోసి కార్యకర్తలు గా మిగిలిపోతున్నారే తప్పా, ముత్తాతలు తాతలు తండ్రుల కాలం నుండి ఒకే పార్టీని నమ్ముకుని ఉన్నప్పటికీ కనీస గుర్తింపు కూడా లేని పరిస్థితి గ్రామాలలో జరుగుతున్నదని గుర్తు చేశారు. కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులాలుగా విడగొట్టి చిచ్చు పెట్టి గొర్రెలు బర్రెలు చాప పిల్లలు ఇస్తూ రాజకీయంగా అణిచివేతకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాల వారు అసెంబ్లీ చట్టసభలలో ప్రసంగాలు ఇస్తుంటే, బీసీలు అణిచివేతకు గురై సంకెళ్ల బానిసలుగా చేస్తున్నారని అన్నారు. బీసీలకు రాజకీయంగా 50% స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగా నీ ముందుకు తీసుకువస్తే బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు చదువుకొని చైతన్యం అయినట్లయితే బీసీలకు రాజ్యాధికారం వస్తది అని అన్నారు. బీసీ కులాలు అన్ని కలిసి ఒకటే కులం అయిన రోజు రాజ్యాధికారాన్ని అను భవిం చవచ్చని తెలిపారు. ఇప్పటికైనా బీసీలు ఐక్యతగా ఉంటూ ఓటు ఆయుధంతో అగ్రకులాల వారికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కి ంగ్ ప్రెసిడెంట్ బీసీ సంక్షేమ సంఘం శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం విక్రమ్ గౌడ్ సింగం నాగేష్ గౌడ్ కషాన్న యాదవ్ పెద్దయ్య యాదవ్ కొమ్ము శ్రీనివాసు యాదవ్ వంగూరు మండల ప్రధాన కార్యదర్శి చౌడంపల్లి పుల్లయ్య యాదవ్ క్యామ మల్లేష్ రాజేందర్ ఎర్రవోలు వెంకటేష్ దిండి బాలస్వామి గౌడ్ , బీసీ కుల సంఘాల అధ్యక్షులు తిరుపతయ్య, శ్రీను , రమేష్ , జనార్ధన్ , దశరథం, వెంకటస్వామి , బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
2
గురువారం - అక్టోబర్ 12, 2023
www.navatelangana.com



'ఉపాధి హామీ సమస్యల పరిష్కరించాలి'

ఆత్మకూరు : ఉపాధి హామి సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లె పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, మండల అధ్యక్షులు శంకర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. 2023 –24 ఆర్థిక సంవత్సరంగాను ఉపాధి హామీకి కేవలం రూ.60వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని, గత ఏడాదితో పోలిస్తే 30శాతం బడ్జెట్ తక్కువ కేటాయించారని విమర్శించారు. 18 రాష్ట్రాలకు మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.6366 కోట్ల బకాయిలు చెల్లించాల్సిందని గుర్తు చేశారు. ఏడాదికి 200 దినాల పనులు కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశంలో టెంటు గడ్డపార తట్ట, బుట్ట, మంచినీటి వసతి లాంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పక్ష రాష్ట్రాలకు కేంద్రం నిధులు విడుదలలో నిర్లక్ష్యం చూపుతుందని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో డి.మోహన్, ఎస్.రాజు, జి.మహేష్, మొగిలిన్న, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అనుకూలమంటారు పార్లమెంటులో బిల్లు ఎందుకు పెట్టారు

- ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పాదయాత్ర



పెబ్బేరు : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటారు మరి పార్లమెంటులో బిల్లు ఎందుకు పెట్టారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం ఆయన చేపట్టిన పాదయాత్రకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలస్థాయి గల్లీ బీజేపీ నాయకులు నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ వరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు అనుకూల మంటారు. కానీ పార్లమెంటులో బిల్లు పెట్టకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారని ఆయన మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 1996 నుండి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలను చేస్తున్నామని వెల్లడించారు. అప్పటినుండి గత వారం క్రితం వరకు నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. కొద్ది రోజుల క్రితం వరంగల్ పర్యటనలో కిషన్ రెడ్డి సమక్షం లో నరేంద్ర మోడీని కలిశానని వర్గీకరణ బిల్లుకు అనుకూలమంటూ జాప్యం చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా వచ్చే పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు పెట్టి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సమావేశంలో కోళ్ల శివ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎర్రమోని యాదగిరి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి, మీసాల నాగరాజు మాదిగ జిల్లా కో–కన్వీనర్, గంధం గట్టయ్య, పెద్దింటి వెంకటేష్, గాడిమూడి మన్నెం, కురుమూర్తి, రాజనగరం రాజేష్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పాదయాత్ర కొనసాగింది.


బీఆర్ఎస్ ప్రభుత్వంలో భ్రష్టు పట్టిన పాలన

- అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తాం
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్



మదనాపురం : దేవరకద్ర శాసనసభ్యుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గత తొమ్మిదేళ్ళ నుండి పరిపాలనను పక్కన పెట్టి ధనార్జనే ధ్యేయంగా కొనసాగారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కొత్తకోట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఎల్‌ఏ నేడు అక్రమాస్తులను సంపాదించి బంగ్లాలు కట్టుకొని, ఇష్టానుసారంగా భూములను కొని వేలాది కోట్లకు పడగలెత్తాడని విమర్శలు గుప్పించారు. నల్లమట్టి, ఇసుక, కమిషన్లను ఎజెండాగా పెట్టుకున్న స్థానిక శాసనసభ్యులు దేవరకద్ర నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏం లేదన్నారు. కేసీఆర్ పథకాలు అంటూ ప్రజలకు అరకొరగా వేసి, నాయకులను మేపడమే పనిగా పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలన భ్రష్టు పట్టిందన్నారు. ఇంత వరకు దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీసీ బందు అంటూ ప్రగాల్బాలు పలికిన కేసీఆర్ ఎన్నికలు వస్తుంటే కొత్త హామీలు అని ఊసర వెల్లి వేషాలు వేయడం సరికాదన్నారు. ప్రజలకు సంక్షేమం జరగాలంటే మళ్లీ కాంగ్రెస్ వల్లనే సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ఖచ్చితంగా అమలు పరచి అండగా నిలుస్తామని బరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, శ్రీనివాస్, మారెన్న మహేష్, అంజద్, నారోత్తం రెడ్డి, ప్రవీణ్ కుమార్, చాంద్ పాషా, మంగరాయి శివుడు, గంగాధర్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రపంచ తపాలా వారోత్సవాలు



పెద్దమందడి : ప్రపంచ తపాల దినోత్సవ వారోత్సవాలను ఈనెల 9 నుంచి వనపర్తి హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఐపిఓ విక్రమ్ వారోత్సవాల్లో భాగంగా పోస్ట్ ఆఫీస్‌లో ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బారతీ య సంస్కృతిలో భారతీయ చరిత్రలో తపాలా శాఖకి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈరోజుల్లో కూడా రవాణా వ్యవస్థ, కనీస మౌలిక సదుపాయా లు అందుబాటులో లేని మారుమూల గ్రామాల్లో కూడా ప్రతి ఇంటికి ప్రతి సందేశాన్ని చేరుస్తున్న వ్యవస్థ తపాలా వ్యవస్థ అని, పురాతన పద్ధతులతో పటిష్టంగా అన్ని సేవలు అందిస్తున్న మేటి నమ్మకపు సంస్థ గ్రామీణ తపాల కార్యాలయాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాల నిమిత్తం ప్రతి ఒక్క సేవలను సులభంగా తపాలా కార్యాలయాలు అందిస్తు న్నాయని వారు కొనియాడారు. నేడు దేశంలో తపాలా శాఖ లేని ఊరు లేదని ఇప్పుడు మన పోస్ట్ ఆఫీసు గడప గడపకు కొత్త కొత్త హంగులతో సరికొత్త అధ్యాయం మొదలు పెట్టిందాన్నారు. అందులో భాగంగా చిన్న మొత్తాల పొదుపు(రికరింగ్ డిపాజిట్), నెలవారీ ఆదాయం స్కీమ్ (మంత్లీ ఇంకం స్కీమ్), ఆడపిల్ల పుడితే సుకన్య సమృద్ధి యోజాన, తపాలా జీవిత భీమాలు, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం, సురక్షా భీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన, ఆధార్ సర్విస్, ఉత్తరాల బట్వాడా, స్పీడ్ పోస్ట్ సర్వీసెస్, అయుష్మన్ భారత్ పథకం, పీఎం శ్రమ యోగి మాన్‌దన్ పథకం, ట్రైన్ టికెట్ బుకింగ్ సర్విస్, బస్ టికెట్ బుకింగ్ సర్విస్, పాస్‌కార్డు సర్విస్ ఇలా చెప్పుకుంటూపోతే ప్రతి ఒక్క సేవలను మన పోస్ట్ ఆఫీసు మన ఇంటి వద్దే అందిస్తుందని వారు తెలిపారు. ఈ ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకలు సందర్భంగా అక్టోబర్ 9 నుండి అక్టోబరు 13 వరకు తపాలా శాఖ అందిస్తున్న సేవలను మరింత విస్తృతమ్ చేసి మన పోస్ట్ ఆఫీసు ఖ్యాతిని మరింత పెంచుకుందామని తపాలా ఉద్యోగులకు తెలిపారు. ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో పాల్గొని తపాలా వారోత్సవాలనీ విజయవంతం చేయాలన్నారు. ఆపరేషన్ యారో ద్వారా తపాలా శాఖ భారత దేశంలో తన ఉనికిని కాపాడుకోగలిగింది. ప్రస్తుతం పలు పొదుపు పథకాలని కూడా తపాలా శాఖ నిర్వహిస్తుంది. ఇప్పుడు సమాచారం ఎంత త్వరగా వచ్చినా,పోస్టుమ్యాన్ తెచ్చిన ఉత్తరంతో ఉన్న అనుబంధం వేరు. టెలిగ్రామ్ ఉన్నప్పటికీ, ప్రజలు ఎక్కువగా తపాలా శాఖపైనే ఆధారపడే వారు. అందుకే పోస్టుమ్యాన్ అంటే ఓ నమ్మకమన్నారు.

ఆస్పత్రిని సందర్శించిన సెంట్రల్ పరిశీలక బృందం

మదనాపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సెంట్రల్ వైద్య బృందం బుధవారం సందర్శించారు. ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ నిశాంత్ అగర్వాల్, డాక్టర్ సిన్నిరవి ఆధ్వర్యంలో సిబ్బంది పీహెచ్‌సీలోని రికార్డులని, శానిటేషన్ పట్ల పరిశీలించారు. రోగులకు అందుతున్న చికిత్స వివరాలపై స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో ఏఎన్ఎంలు నిర్వహించే తీరు పట్ల సబ్ సెంటర్ల వివరాలపై ఆరా తీసి మందుల పంపిణీ విధానంపై వెల్లడించారు. అనంతరం నేషనల్ క్వాలిటీ అసైస్మెంట్ స్టాండర్డ్స్ వారు ఆసుపత్రి సిబ్బందిని అభినందించి ఇలాగే సేవలు కొనసాగించాలని వివరించారు. కార్యక్రమంలో పరిశీలకులు బాబు నాయక్, వనపర్తి జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, డాక్టర్ శ్రీనివాసులు, సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, డాక్టర్ భవాని రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, సిబ్బంది సురేష్ గౌడ్, విజయ్, మహేందర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పకడ్బందీగా ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు చేపట్టాలి

- అధికారుల ఆదేశించిన కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి ఎన్ఫోర్స్మెంట్ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తరుణంలో జిల్లాలో ఎక్కడ చట్టవిరుద్ధమైన చీప్ లిక్కర్, మాదక ద్రవ్యాలు, అనుమతులు లేని వాహనాలు, అక్రమంగా డబ్బులు రవాణా వంటివి జరగడానికి వీలు లేదన్నారు. నిర్లక్ష్యానికి ఏ మాత్రం తావులేకుండా జిల్లాలో జరుగుచున్న రవాణాపై ప్రత్యేక డేగ కన్ను పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో 6 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్, ఎక్సైజ్, రవాణా, కమర్షియల్ టాక్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మూకుమ్మడిగా సోదాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఏ చెక్ పోస్టు లో ఎవరు పనిచేస్తున్నారు, ఎన్ని సీజ్ చేశారు, సీజ్ చేసిన వివరాలు ఎప్పటికప్పుడు తనకు, కంట్రోల్ రూం కు పంపించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం చేస్తే మాత్రం చాలా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీల్లో చాకచక్యంతో పాటు పారదర్శకత ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 6 పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇకనుండి రవాణా, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన అధికారులు సైతం చెక్ పోస్ట్ వద్ద ఉండి సమన్వయంతో పనిచేసే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభుకుమార్, జిల్లా రవాణా అధికారి రామేశ్వర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి, ఇంకంటాక్స్ అధికారి, సీజర్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఎన్నికల నిబంధనలు పాటించాలి : కలెక్టర్

ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రతి ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అందరూ ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఫ్లెక్సీ డిజిటల్ యజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఎన్నికల సందర్భంగా ప్రచార సామాగ్రి ప్రింటింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ప్రచారం కొరకు ఇచ్చే కరపత్రాలు, గొడపత్రికలు, ఫ్లెక్సీలపై ప్రచారం ఇచ్చే వారి వివరాలు నిర్ణీత ప్రోఫార్మాలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ వారు సైతం ప్రచారం ఇచ్చే వారి పూర్తి వివరాలు దరఖాస్తు ఫారం లో తీసుకొని తనవద్ద భద్రంగా రికార్డు చేసుకోవాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్ వారు సంబంధిత ప్రచారానికి సంబంధించి ఎన్ని కాపీలు ప్రింట్ చేశారు అందుకు ఎన్ని రూపాయలు ఖర్చు అయ్యాయి అనే వివరాలు ఎప్పటికప్పుడు జిల్లా వ్యయ కమిటీకి అందజేయాలని తెలియజేశారు. ప్రతి కరపత్రం, పోస్టర్ పై సంబంధిత ప్రింటింగ్ ప్రెస్ పేరు, తేది, బిల్లు క్రమ సంఖ్య ఎన్ని కాపీలు ముద్రించారు అనే పూర్తి వివరాలు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా నియమాలు అతిక్రమిస్తే చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకుడు రమేష్ రెడ్డి, అందరూ ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 24,48,72 నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పై రాజకీయ పార్టీలకు సంబంధించిన, బ్యానర్లు, వాల్ పోస్టర్లు, గోడ రాతలు ఎక్కడ లేకుండా తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, గోడలపై రాతలను వెంటనే తొలగించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారులు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో తిరిగి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా 24గంటల నివేదిక 48గంటల నివేదిక 72గంటల నివేదిక ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నివేదించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. వనపర్తి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలు, మరుగుదొడ్లు, వీల్ చైర్స్, ర్యాంపులు మంచినీటి సౌకర్యం, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు స్వయంగా పరిశీలించి ఏర్పాట్ల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం

ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి
- ఎన్నికలపై సెక్టోరియల్ పోలీస్ అధికారులకు శిక్షణ

నవతెలంగాణ-వనపర్తి

నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు అన్ని ఏర్పాట్లతో పూర్తి సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పోలీస్ అధికారులను ఆదేశించారు. రాబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుదవారం ఎస్పీ పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. చెక్ పోస్టుల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో వీడియో కవరేజ్ చేయటం, క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంబంధిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనలు చేశారు. ఎస్ ఎస్ టి టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో ఉండే అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు తెలియజేశారు. పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుట పై పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోపాల్పేట్ మండలం బుద్ధారం గ్రామంలో బుద్ధారం గండి, పెద్దమందడి మండలం మోజర్ల గేట్ దగ్గర అమరచింత మండలం నాగర్కడ్మల్ దగ్గర పెబ్బేరు మండలం రంగాపురం దగ్గర చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 7,93,000/– డబ్బులను, 290లీటర్స్ లిక్కర్ పట్టుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్, వనపర్తి సీఐ మహేశ్వరరావు, కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూర్ సీఐ రత్నం, సీసీఎస్ సిఐ, ఎలక్షన్ సెల్ ఎస్ఐ రామరాజు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల మీడియా, మానిటరింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దృష్ట్యా వనపర్తి జిల్లాలో మీడియాకు జిల్లాలో జరుగుచున్న ఎన్నికల పూర్తి సమాచారం కోసం మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా ఐడీఓసీ సముదాయంలో రూమ్ నెంబర్ 22లో మీడియా సెంటర్ ఎంసీఎంసీ(మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ)ని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పౌర సంబంధాల అధికారి, మీడియా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల కోసం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎంసీఎంసీ ఏర్పాటు చేశామని, ఇందులో ఎన్నికలకు సంబంధించిన సమాచారం, పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఎన్నికల అధికారుల సమచారం అందుబాటులో ఉంటుందన్నారు. మీడియా సెంటర్‌లో మీడియా ప్రతినిధులు పాటించాల్సిన వీధి విధానాలు, టి.వి, వైఫై తదితర సదుపాయాలు జర్నలిస్టులకు అందుబాటులో ఉంచుతామని, వీటన్నిటిని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంసీఎంసీలో సీనియర్ జర్నలిస్టులతో కూడిన ఓ కమిటీ ఉంటుందని వారు ఎప్పటికప్పుడు వార్తలను పర్యవేక్షిస్తుంటారని, ఎక్కడైనా తప్పుడు వార్తలు ప్రచురించబడితే వెంటనే తెలిసిపోతుందన్నారు. కావున జర్నలిస్టులందరూ వార్త ప్రచురితం చేసే ముందు ఒకటికి రెండుసార్లు సరైనదా లేదా సరిచూసుకొని వేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున జర్నలిస్టులందరూ నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని ఓటర్లను ప్రభావితం చేసే వార్తలు రాయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతిరావ్, డీపీఆర్ఓ సీతారామ్, వనపర్తి జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి :

బిఆర్ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి మండల రైతుబంధు అధ్యక్షుడు దేవర్ల నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీనివాసపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. వారికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. ప్రతి గడపకూ వెళ్లాలని, ప్రతి మనిషిని కలవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల మద్దతు అభ్యర్థించాలన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, అభివృద్ధి చెందని గ్రామం లేదన్నారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మవడి, న్యూట్రిషన్ కిట్ , రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరంటు, ఆసరా పింఛన్లు, కంటివెలుగు తదితర పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలోనూ లేవని గుర్తు చేయాలన్నారు. ఉచిత చేపపిల్లలు, సబ్సిడీ గొర్రెల పథకాలతో గొల్ల, కురుమలు, మత్స్యకారుల కుటుంబాలకు ఆసరాగా నిలబడిందన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు అమలు చేశామన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు వారి కాళ్ల మీద వాళ్లు నిలబడి ఆర్థికంగా బలపడాలన్నది కేసీఆర్ ఆకాంక్ష అని గుర్తు చేశారు. పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రతి ఓటరునూ కోరాలని కార్యకర్తలకు సూచించారు.



ఫంక్షన్ మంజూరు చేయండి మహాప్రభో!



ఆత్మకూర్ : అమరచింత గ్రామానికి చెందిన అనంతమ్మ(80) స్పెన్సర్ మందులు చేయాలని కోరుతున్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత గ్రామం కృష్ణంపల్లి అయిన 40 సంవత్సరాల క్రితం నుండి తన కూతురు అంజమ్మ దగ్గర జీవనం కొనసాగిస్తున్నానని, పింఛన్ మంజూరు చేయాలని అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందని కావున నాపై దయ ఉంచి పింఛను మంజూరు చేయాలని కోరారు.

నేడు ఉమ్మడి జిల్లా శిక్షణా తరగతులు



వీపనగండ్ల : పట్టణంలో గురువారం నుంచి, 12, 13 తేదీలలో రెండు రోజులపాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి, వి.కృష్ణయ్య, నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. మండలంలోని గ్రామాల వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
నాగర్ కర్నూల్
గురువారం అక్టోబర్ 12, 2023 www.navatelangana.com



ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్

బిజినేపల్లి : ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ డీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ చేతుల మీదుగా జిల్లా ఓబిసి డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా కారుకొండ శ్రీనివాస్ గౌడ్ నియమించి ఆర్డర్ కాపీని అందజేశారు. నా పైన నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. నాకు సహకరించిన కాంగ్రెస్ బిజినపల్లి మండల అధ్యక్షుడు కూచుకూళ్ల సుహసన్ రెడ్డి, కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి నెల్లికంటి గోపాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అజీజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తె ఈశ్వర్, కారుకొండ నిరంజన్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

'దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి'



కందనూలు : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో ఈనెల 15 నుంచి 9 రోజుల పాటు నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆలయ అధ్యక్షులు వాస ఈశ్వరయ్య కోరారు. బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ వివరాల పుస్తకాన్ని, చీరలు, వస్త్రాల పూజా కార్యక్రమాలు ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం నిర్వహించే కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శ్రీనివాస సిండికేట్ ఆధ్వర్యంలో నిర్వహించే పూజాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆకుతోట మధుమోహన్, బిల్లాకంటి రవికుమార్, హరిబాబు, ఆకారపు విశ్వనాథం, కోట్ర బలరాముడు, ఎలిమే ఈశ్వరయ్య, మిడిదొడ్డి చంద్రశేఖర్, చిగుళ్లపల్లి రమణ, బాదం నరేందర్, పోలిశెట్టి బాల చిదంబరం, బ్రహ్మం, హకీమ్, కిషోర్, బాదం పరమేశ్వర్, కంచర్ల శ్యాంసుందర్, గంధం ప్రసాద్, శ్రీహర్ష, వినయ్, యాదయ్య, మలిపెద్ది చంద్రశేఖర్, సోమిశెట్టి చంద్రశేఖర్, కండే సాయిశంకర్, అల్లంపల్లి వాసుబాబు పాల్గొన్నారు..

చికిత్స పొందుతూ చిన్నారి మృతి



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన షాజ్మీన్(06) డెంగీతో హైదరాబాదులోని జూబిలీ హిల్స్ రెయిన్‌బో చిన్నపిల్లల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపి న వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని 23వ వార్డు పరిధిలో గల రహ త్ నగర్‌కాలనీకి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ షాకీర్ కూతురు శాజ్ స్మిన్‌కు వారంరోజుల క్రితం జ్వరం రావడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించగా డెంగీ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని రెయిన్‌బో చిన్నపిల్లల ఆస్పత్రిలో చేర్పించారు. డెంగ్యూ వైరస్ కారణంగా అవయవాలు క్రమక్రమంగా చెడిపోవడం వల్ల గుండె పోటు రావడంతో పాప మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని చిన్నారి తండ్రి షాకీర్ తెలిపారు. వారంరోజుల పాటు చికిత్స జరపడమే కాకుండా సుమారు రూ.18లక్షలు అప్పు సొప్పు చేసి వైద్యం కోసం వెచ్చించిన పాప దక్కకపోవడం పట్ల చిన్నారి కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి శాజ్ స్మిన్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ శాజ్ స్మిన్ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆ పాఠశాల యాజమాన్యం మధ్యాహ్నం నుంచి విద్యార్థులకు సెలవు ప్రకటించారు.

22న యూత్ డిక్లరేషన్‌పై భారీ బహిరంగ సభ



కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో గల ఎస్ఎం గార్డెన్లో ఈనెల 22న జరిగే యూత్ డిక్లరేషన్‌పై జరిగే భారీ బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటం మౌలాలి అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ పివి.మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివి.మోహన్ మాట్లాడుతూ ఈనెల 22న జరిగే యూత్ డిక్లరేషన్ భారీ బహిరంగ సభకు యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి అరెపల్లి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్, అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.వహీద్, తాలూకా కార్యదర్శి శివరాజ్ పాల్గొన్నారు.

టైపిస్ట్ నుంచి అదనపు గిర్ధావరి



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా దాచేపల్లి అనిల్ కుమార్ మూడు సంవత్సరాల నుండి విధులలో చేరి మండలం ప్రజలకు బాధ్యతాయుతంగా, విధి నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వహిస్తూ మండల ప్రజల మన్ననలు పొందాడు. శనివారం పదోన్నతి అదన పు గిర్ధవరిగా రావడం పట్ల కార్యాలయం సిబ్బంది అనిల్‌ను అభినందనలు తెలిపారు. అదనపు గిర్ధవరిగా రావడం చాలా సంతోషమన్నారు. పదోన్నతిపై అదనపు గిర్ధవరిగా లింగాల మండలం తహసిల్దార్ కార్యాలయనికి వెళ్తున్నట్లు అనిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



వెల్దండ : మండల పరిధిలోని కుప్పగండ్ల చెందిన గోరటి చెన్నకిష్టయ్య, గోరటి మల్లేష్‌లు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను కుప్పగండ్ల మాజీ సర్పంచ్, సింగల్ విండో డైరెక్టర్ మక్తాల శేఖర్ పరామర్శించి ఓదార్చారు. వారి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేల చొప్పున మొత్తం రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట కృష్ణయ్య, ధశరథం, అంబేద్కర్ యువజన అధ్యక్షుడు పరేషా సైదులు, కిరణ్, బొజ్జయ్య, బాలకిష్టయ్య, వెంకటయ్య గౌడ్, శ్రీను యాదవ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్



కొల్లాపూర్ రూరల్ : మండలంలోని ముక్కిడిగుండం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నాయకులు ముక్కిడిగుండం గ్రామ మాజీ సర్పంచ్ శారద లోకేష్ అధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో ముక్కిడిగుండం గ్రామ మాజీ సర్పంచ్ ఒరే వెంకటస్వామి, మాదశి కురువ సంఘం తాలూకా నాయకులు ఒరే నాగమలయ్య, మాజీ ఎఫ్ఆర్‌సీ చైర్మెన్ సుధాకర్, గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షులు ఎత్తం సాయికృష్ణ గ్రామ 4వ వార్డ్ మెంబర్ ఒరే లింగస్వామీ, పలువురు గ్రామ రైతు సంఘం నాయకులు, కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి..

- నవతెలంగాణతో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- విద్యాభివృద్ధిలో కల్వకుర్తి ప్రాంతం వెనుకబడింది
- ప్రజా ప్రతినిధులు పైరవీ కారులుగా మారారు

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. విద్యాభివృద్ధి విషయంలో ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపో యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవా రం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. నియోజ కవర్గంలో ప్రజా ప్రతినిధు లుగా ఎన్నికైన వారు పైరవీకారులుగా అవతారం ఎత్తి నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలలో అనేక నియోజకవర్గాలలో డిగ్రీ కళాశాలలో, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు అవుతుంటే కల్వకుర్తి నియోజకవర్గంలో అలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రయత్నిం చకుండా అడ్డుకున్నారని స్థానిక ఎమ్మెల్యేలకే సీఎం కేసీఆర్ పూర్తి అధికారం ఇచ్చారన్నారు. విద్య వైద్యం, సాగునీరు అందిస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినట్టేనన్నారు. ప్రజాప్రతినిధులు ఆదిశగా ప్రయత్నించలేదని మండిపడ్డారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు 2018 వరకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ఎంతగానో కృషి చేశానని ఆ తర్వాత ఈ అంశం నా పరిధిలో లేకపోవడం వల్ల కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచం దంగా ఉన్నాయన్నారు. కనీసం కేఎల్ఐ ప్రధాన కాలువ కూడా పూర్తి చేయలేకపో యారన్నారు. మిడ్జిల్ మండ లంలోని రాణిపేట సమీపంలో ఆక్వాడెట్ నిర్మాణం విషయంలో సొంత డబ్బులు ఖర్చు చేసినట్లు ఆయన గుర్తు చేశా రు. ఇప్పటికే డిస్ట్రిబ్యూషన్ కాలువల ద్వారా రైతుల పొలాలకు సాగునీరు పారించాల్సి ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా ఆ పనులు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. నా కృషి వల్ల వెల్దండ, మాడుగుల మండలాలలోని కేఎల్ఐ కాల్వలో భూములు కోల్పోయిన వివిధ గ్రామాల రైతులకు నష్టపరిహారం ఇప్పించ్చామన్నారు.



100 పడకల ఆస్పత్రి నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం..

కల్వకుర్తి నియోజకవర్గానికి 5ఏళ్ల క్రితమే 100 పడకల ఆస్పత్రి మంజూరు అయ్యిందని ఈ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా 100 పడకల ఆస్పత్రి నిర్మాణం ఆలస్యమైందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు ఆదరాబాదరాగా 100 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. మిగతా చోట్ల 100 పడకల ఆస్పత్రి భవనాలు నిర్మాణం పూర్తయి ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. మరోసారి ప్రజలు తప్పుడు నిర్ణయం తీసుకుంటే ఈ ప్రాంతం అభివృద్ధిలో మరింత వెనుకబడే అవకాశం ఉందన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా..!

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు మంచి పాలన అందించేందుకు కృషి చేస్తానని, అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేసే విధంగా ప్రయత్నిస్తానన్నారు. ముఖ్యంగా ప్రజలకు విద్య వైద్యం, సాగునీరు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన అంశాలుగా ముందుకు సాగుతానని చెప్పారు. ముఖ్యంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను ఏడాదిలోపు పూర్తి చేయించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తానన్నారు. విద్యాపరంగా పలు విద్యాసంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తానని చెప్పారు. వంద పడకల ఆస్పత్రి త్వరితగతిన పూర్తి చేయించి నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు..

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నారాయణరెడ్డి చెప్పారు. గృహలక్ష్మి పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2,500 చెల్లిస్తామని, 500కే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహిళలకు ఉచితంగా రాష్ట్రం మొత్తం ఆర్టీసీ బస్సులో ప్రయాణించే అవకాశం కల్పిస్తామని, ప్రతి ఏడాది రైతుకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని, రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

రాజకీయ పార్టీల అభ్యర్థుల సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు ఎన్నికల నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ఈ సువిధ ద్వారానే అనుమతులు అందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దశం చేస్తూ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట మూడు నియోజకవర్గాలలోని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఎన్నికల విధుల్లో అలసత్వం వీడి పనిచేయాలని ఎప్పటికప్పుడు కేసుల వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి పంపాలన్నారు. నిర్లక్ష్యం చేసే ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునే ముందు



ఎన్నికల నియమావళి ప్రకారం తప్పనిసరి ఈ సువిధ ద్వారానే అనుమతులను అందించాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రతిరోజు రోజువారి నివేదికలను ఉదయం 9గంటల లోపు జిల్లా ఎన్నికల అధికారికి నివేదికలు పంపేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ముందు నిర్వహించే బందోబస్తు గూర్చి చర్చించారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, వీడియో సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఆయా బృందాలకు శాసనసభ నియోజకవర్గాల వారీగా విధులు కేటాయించామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం, నగదు, కానుకల పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సువిధ యాప్ నిర్వహణపై పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ మనోహర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ ఆర్డీవో వెంకటరెడ్డి, అచ్చంపేట ఆర్డిఓ గోపిరామ్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ మోహన్‌కుమార్, అచ్చంపేట డీఎస్పీ కృష్ణకిరణ్, కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, ఎస్బీ, డీఎస్పీ నరసింహులు, ఎస్బీసీఐ టాటా బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ : ఎస్పీ

- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్ ఊరుకొండ మండలాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఊరుకొండ మండలంలోని ముచ్చర్లపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెక్‌పోస్ట్‌ల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించి తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ పార్థసారథి గౌడ్, సీఐ ఆంజనేయులు, ఎస్సై డి.లెనిన్, సిబ్బంది ఉన్నారు.





వెల్దండ : ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో పోలీసులు తనిఖీ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా పోలీసు సూపరిటెండెంట్ మనోహర్ అన్నారు. బుధవారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గేటు సమీపంలో ఏర్పాటు చేసిన పోలీసుల తనిఖీ చెక్‌పోస్ట్ వద్ద ఎస్పీ దగ్గరుండి వాహనాలు తనిఖీ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల తనఖీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ సూచించారు. చెక్‌పోస్ట్‌ల వద్ద పకడ్బందీ తనిఖీలతో ఎన్నికలలో ఎలాంటి డబ్బు ప్రవాహం లేకుండా ఎన్నికల సాఫీగా నిర్వహించేందుకు వీలుంటుందన్నారు. తనిఖీలలో వెల్దండ ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు వంగూరు ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాగత బైక్ ర్యాలీ



నవతెలంగాణ-అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి ఇద్దరు జడ్పీటీసీలు, ఒక ఎంపీపీ, మరొక వైస్ ఎంపిపీ, మాజీ మార్కెట్ చైర్మన్‌లు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా స్వాగత బైక్‌ర్యాలీ హాజీపూర్ నుంచి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలారా ఎవ్వరు కూడా గువ్వల బాలరాజుకు భయపడాల్సిన అవసరం లేదని, మీరు ధైర్యంగా ఉండండి మీ వెంట కాంగ్రెస్, మేము అందరం అండగా ఉంటుందన్నారు. మరి కొద్ది రోజుల్లో ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లోకి చేరుతున్నారన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి ఆ పార్టీలో ఉన్న మేము ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పడ్డామన్నారు. ప్రజలకు నమ్ముకున్న కార్యకర్తలకు పనులు చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేట ఆత్మగౌరవం కాపాడటం కోసం మనందరం కలిసి అచ్చంపేటలోని నూతన రాజకీయ పునరీకరణ కోసం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు ప్రతాపరెడ్డి, మంత్రియనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ సీఎం.రెడ్డి, కట్ట అనంతరెడ్డి, రాజేందర్ న్యాయవాది, నర్సింహారెడ్డి ఉన్నారు



చదువుపై బాలికలు శ్రద్ధ వహించాలి : సీఐ



కందనూలు : బాలికలు చదువుపై దృష్టి పెట్టాలని చదువును అశ్రద్ధ చేయొద్దని మీలో ఉన్న నైపుణ్యాన్ని పదిమందికి ఉపయోగపడేలా ఉండాలని నాగర్‌కర్నూల్ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ బాలికల పాఠశాల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతి విద్యార్థిని చదువుకోవాలని చెడు సాహసాలకు పోకూడదని, సెల్‌ఫోన్‌లను మీ జీవితానికి ఉపయోగపడేలా చూడాలని అనవసరదాన్లకు వెళ్ళకూడదన్నారు. చదువుతోపాటు మీకు ఇదే ఇంట్రెస్ట్ ఉంటదో గోల్డెన్ సెలక్షన్ చేసుకోవాలని దాని మీదనే శ్రద్ధ వహించాలన్నారు. అనవసర విషయాలకు మీరు వెళ్ళకూడదని మీ జీవితము మీ మీద ఆధారపడి ఉంటుందన్నారు. బాలికలు చక్కగా చదువుకుంటున్నారని ఇంకా శ్రద్ధ వహించాలని ప్రతి కాంపిటీషన్లో బాలికలదే పైచేయి ఉందని చదువుతోపాటు మీలో ఉన్న నైపుణ్యాన్ని స్వేచ్ఛగా పదిమందికి చెప్పేవిధంగా ఉన్నప్పుడే మీ ధైర్యంపై నమ్మకం వస్తుందన్నారు. బాలవిహాలను నిర్మూలించడానికి అందరం ఐక్యంగా ఉండాలన్నారు. అలాంటి సమాచారాలు ఏమైనా ఉంటే వెంటనే తల్లిదండ్రులకు కానీ, ప్రధానోపాధ్యాయులకు గాని తెలుపాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఏడుకొండలు, సమస్త అడ్వైజర్ శ్రీధర్ రిటర్న్ ఎంఈఓ. పాఠశాల ప్రధానోపాధ్యాయు భాస్కర్ రెడ్డి, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జివి.రామకృష్ణ, కార్యదర్శి సంపత్ కుమార్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధిని హామీ పథకాన్ని పరిరక్షించాలి

- వ్యా.కా.స జిల్లా కార్యదర్శి నరసింహ



తెలకపల్లి : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. బుధవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది వెంకటప్పకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కోత విధించిన నిధులను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు గోపాస్ లక్ష్మణ్, మండల నాయకులు నందిపేట భాస్కర్ పాల్గొన్నారు.

కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ముఖాముఖి



పదర : కోనేరు సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని మద్దిమడుగు గ్రామంలో ప్రభుత్వ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో వెంకటయ్య, ఏపిఎం ఈశ్వరయ్య, ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ జాబ్ కార్డు లేని వారి సమస్యలపై మాట్లామన్నారు. మహిళా సంఘాలు మళ్లీ బలోపేతం కావాలంటే తిరిగి పొదుపులు చేసుకొని, లోన్‌లు పొందాలని తద్వారా మహిళా సాధికారతకు జీవం పోసినట్లు అవుతుందన్నారు. పోడు భూములు కలిగిన చెంచు వారికి, గిరివికాసపు బోర్లు మంజూరు చేశామన్నారు. అందుకు కావలసిన పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకువొచ్చని సూచించారు. కార్యక్రమంలో చెంచులు అడిగిన వివిధ సమస్యలకు అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో కృష్ణ, అంజయ్య, శ్రీను, కోనేరు సంస్థ సభ్యులు డాలి భగత్, ఇస్మాయిల్, తిరుపతయ్య, బాలకృష్ణ, స్వాతి పాల్గొన్నారు.

దాడి చేసిన వారు బహిర్గతంగా క్షమాపణ చెప్పాలి



కందనూలు : నాగర్‌కర్నూల్ నియోజకవర్గ జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిపై జరిగిన దాడిని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి తీవ్రంగా ఖండించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సోమవారం ఒక టీవీ ఛానల్ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి పనులపై వివిధ రాజకీయ పార్టీల నాయకులను పిలిచి వారితో ఇంటర్వ్యూ తీసుకోగా జనసేనపార్టీ నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్ గౌడ్‌కు అవకాశం రాకపోవడంతో తానంతట తాను తిరిగి వచ్చే క్రమంలో బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు అతనిపై దాడి చేశారన్నారు. దానికి ప్రజాప్రతినిధి సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. కాబట్టి అధికార పార్టీ వాళ్ల దాడి చేసిన వారు బహిర్గతంగా క్షమాపణ చెప్పాలన్నారు. సమావేశంలో మహేష్, వంశీ, రాజు నాయక్, మహేష్, సూర్య, సాయి, శరత్, మహేష్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన : ఎస్పీ



జోగులాంబ గద్వాల : జిల్లాలో కానిస్టేబుల్స్‌గా వివిధ విభాగాలలో ఎంపికైన అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్, అటెస్టెడ్/ అటె స్టేషన్ డాక్యుమెంట్స్‌లను ఈ నెల 12,13 తేదీలలో జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని ఎస్పీ సృజన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో కానిస్టేబుల్స్ గా సివిల్, ఏఆర్, టీఎస్ఎస్‌పీ, ఫైర్, ఐటీ అండ్ సీ ట్రాన్స్పోర్ట్,వార్డర్స్ , ఎక్సైజ్ విభాగాలలో ఎంపికైన ఎస్‌సీ టీపీసీ అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఆన్లైన్ లో తీసుకున్న అటెస్టేడ్ డాక్యుమెంట్స్‌లతో క్రింద సూచించిన విధంగా ఈ నెల 12,13 తేదీలలో జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పర్యవేక్షణలో కార్యాలయ ఏ.ఓ సతీశ్ కుమార్, సూపరిం టెండెంట్ నయీా ఆధ్వర్యంలో అభ్యర్థుల ధృవ పత్రాలు, అటేస్టేడ్ డాక్యు మెంట్స్‌లను పరిశీలించి తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

సివిల్/ఏ. అర్ కు ఎంపికైన అభ్యర్థులు..

జిల్లా లో ఎంపికైన ఎస్‌సీటీపీసీ సివిల్-83, ఏ. అర్-34 (మొత్తం 117)మంది అభ్యర్థులు ఈ నెల 12న(గురువారం) జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 05:00 లోపు అందజేయాలని సూచించారు.

ట్రాన్స్పోర్ట్/వార్డర్స్ ఎక్సైజ్ అభ్యర్థులు

జిల్లా లో ఎంపికైన టీఎస్ఎస్‌పీ -74, ఫైర్-15, ఐటీ సీ-6, ట్రాన్స్పోర్ట్-1, వార్డర్స్-2 ఎక్సైజ్-4 మంది అభ్యర్థులు (మొత్తం 102)ఈ నెల 13న జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 05:00 లోపు అందజేయాలన్నారు.

ఎంపికైన అభ్యర్థులు తీసుకురావాల్సిన సర్టిఫికెట్స్..

కానిస్టేబుల్ అర్హత కు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్, 3 సెట్లు జీరాక్స్ కాపీస్, ఆన్లైన్లో లో సబ్మిట్ చేశాక వచ్చినా అటెస్టేడ్ డాక్యుమెంట్స్ పై పోటో, అభ్యర్థి సంతకం, మరియు గెజిటెడ్ అధికారి సంతకం తప్పని సరిగా ఉండాలి. ఈ డాక్యుమెంట్స్ 3 సెట్లు జిరాక్స్ కాపీస్ అందజేయాలి.

జిల్లా లో ఎంపికైన అభ్యర్థులు తప్పని సరిగా ఒరిజినల్ సర్టిఫికెట్స్, అటెస్టేడ్ డాక్యుమెంట్స్ ఇచ్చిన తేదీలలో జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయలని, అందజేయనీ అభ్యర్థులను ఆబ్సెంట్‌గా పరిగణించ బడుతుందనీ ఎస్పీ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీ దొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు హెూటల్ నర్సింహారెడ్డి, నరసింహులు రెడ్డి, తిరుమల రెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహులు, బోయ చంద్రబండ రంగ స్వామి, బోయ మల్లికార్జున్‌లు ఆ పార్టీలను వీడి బుధవారం ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వీరితో పాటు నాగేష్ అశోక్ కిరణ్ నందు వెంకీ ,రాము, తరుణ్ , భీమేష్ విజయ్ నరేష్ , సందీప్ యువరాజ్, శాంతి, నరేష్ తిమ్మప్ప రంగస్వామి అనిల్ ఉదయ్ కుమార్ శేఖర్ దినేష్ ప్రవీణ్ కుమార్ నరసింహులు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చక్రధర్ రావు రంగారెడ్డి, గోపీ, వీరన్న రంగస్వామి కృష్ణయ్య శంకరప్ప, ఖాసీం, వీరన్న జెసిబి ఉజూరప్ప నర్సింహులు కోటిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని ఎత్తివేసేందుకు కుట్ర

- రాష్ట్ర మహిళా కార్యదర్శి లావణ్య



గట్టు : ఉపాధి హామీని ఎత్తివేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్ర చేస్తు న్నదని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి లావణ్య అన్నారు. బుధవారం మండలంలోని మాచర్ల గ్రామంలో కోట్లాదిమంది కూలీలు ఆకలి తీరుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసేందుకు చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని నరేగా సంఘర్ష్ మార్చ్ ఆధ్వర్యంలో మాచర్ల గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి లావణ్య మాచర్ల గ్రామంలోని జాతీయ ఉపాధి హామీ కూలీల నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు చూస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనులు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కూలీ పని చేసుకునే వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకమెత్తివేస్తే ప్రజల జీవనం కష్టంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఇంటింటికీ కృష్ణన్న యాత్ర

- ఎమ్మెల్యే తనయుడికి బైక్ ర్యాలీతో ఘన స్వాగతం

గట్టు : మండలంలోని బోయలగూడెం గ్రామంలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మొదటగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారం భించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ గ్రామానికి ఎమ్మెల్యే, సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేశారని అన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు మరొక్కసారి తన తండ్రికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ జె. విజయ్ కుమార్,వైస్ ఎంపీపీ సుమతి రామాంజనేయులు, రైతు సమన్వ య సమితి మండల అధ్యక్షులు సింగల్ విండో చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాణి వీరేష్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అంగడీ బస్వరాజ్ గద్వాల తిమ్మప్ప, రాము బజారి, హనుమంత్ రెడ్డి,వీరేష్ స్వామి, ఆనంద్, రామ కృష్ణ, మధు,నవీన్,వీరేష్, రఫీ,గోవిందు, సిద్ధూ, గట్టు మండల యూత్ అధ్యక్షులు సంతోష్, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా వాహనాల తనిఖీ



ఉండవల్లి : హైదరాబాదు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లే సరిహద్దు ప్రాంతంలో 44వ జాతీయ రహదారి మీదుగా అధికారులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. బుధవారం జాతీయ రహదారి మీదుగా టోల్గేట్ దగ్గర ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. రాత్రి, పగలు ఈ తనిఖీల్లో భాగంగా 50 నుంచి 100 వరకు వాహ నాలు తనిఖీ చేపడుతున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. మద్యం, నగదుపై అక్రమంగా తరలించే ప్రయత్నంలో భాగంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటివి లభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను.. పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నియ మావళి అమలు, విధివిధానాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలను చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల ప్రక్రియలో జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడల పై ఉన్న పోస్టర్లను తొలగించడం జరిగిందన్నారు. పార్టీల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తు ఎం సీ ఎం సీ అనుమతులు తీసుకోవాలని , ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచారానికి జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఎం సీ ఎం సీ కమిటీ ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలో వచ్చే ప్రచార వార్తలు పరిశీలిస్తారని తెలిపారు. కులాల , మతాలపరంగా ప్రచారం చేయరాదని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయరాదని , పోస్టర్లు , కరపత్రాల ప్రింటింగ్ ప్రెస్ పూర్తి వివరాలను రాజకీయ పార్టీలు అందజేయాలన్నారు. పోలీసుల నుంచి ఎన్.ఓ.సి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ప్రచారాని కి వాడే వాహనాలకు అనుమతులు తీసుకోవాలని, డ్రైవర్ వివరాలు రిటర్నింగ్ అధికారికి అందజేయాలని సూచించారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ నుంచి ఫలితాలు వచ్చేవరకు ఖర్చు చేసిన వివరాలు 30 రోజులలో జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాలని , లేనిపక్షంలో అట్టి అభ్యర్థి అనర్హత అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో చంద్రకళ , సీ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ , బీజేపీ తరపున తరుణ్, కాంగ్రెస్ షేక్ జమాల్, సీపీఐ ఆంజనేయులు, వైఎస్సార్‌పీ నుంచి అతికుల్ రెహ్మాన్ , ఆమ్ ఆద్మీ నుంచి పరమేష్ గౌడ్ , బీఆర్ఎస్ తరపున రాంగోపాల్ , బీఎస్పీ నుంచి సవారన్న, తిరుపాల్ , సీపీఎం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఐ.డీ. ఓ.సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వ యం తో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. దర్శనార్థమై విచ్చేసే భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని , దర్శనమై తిరిగి వెళ్ళేవరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 20న కళ్యాణోత్సం నాడు ఎలాంటి తోపులాట జరుగకుండా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయా లన్నారు. ఈవో కోఆర్డినేషన్ తో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. లొకేషన్ వారీగా సిబ్బంది డ్యూటీలు వేయాలని తెలిపారు. హెల్త్ క్యాంపు , 108 అంబులెన్స్ వాహనం ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల 15 వ నుంచి 24 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ఎక్కడ ఏ సమస్య వచ్చిన త్వరగతిన పరిష్కరించాలన్నారు. మొబైల్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపుల తోపుడు బండ్లు , అంగళ్లు రోడ్డుకు దూరంగా ఉంచాలని, ఆలయ పరిసరాలలో చెత్త కనపడకుండా ఎప్పటికపుడు శుభ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్ వేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకో వాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశి ంచారు. 24 గంటలు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడా లని అన్నారు. ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందిని ఆదేశించారు. 24న సాయంత్రం తుంగభద్రా నది పుష్కర ఘాట్ నందు తెప్పోత్సవం నిర్వహించు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముంద స్తుగా గజ ఈతగాళ్ల ను ఏర్పాటు చేయా లన్నారు. టాయిలెట్స్ , పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావే శంలో ఆర్డీవో చంద్రకళ , ఎ.ఓ భద్రప్ప, ఈవో పురెందర్, డీ ఎం హెచ్ ఓ శశికళ , మున్సిపల్ కమి షనర్ దయానంద్, పంచాయత్ రాజ్ ఈ.ఈ విజయ్ కుమార్, మత్స్య శాఖ షకీలా భాను, ఆలం పూర్ తహసీల్దార్ మంజుల , ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత కట్టుదిట్టంగా ఉండాలి

ఈవీఎంల భద్రత కట్టుదిట్టంగా ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. 35ఈవీఎంలు, 35వీవీ ప్యాట్లు ,35 బ్యాలట్ యూనిట్లను తీసి పరిశీలించి , స్కానింగ్ చేసిన అనంతరం గోడౌన్ లో భద్ర పరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ చంద్రకళ, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు బీజేపీ తరుణ్, కాంగ్రెస్ షేక్ జమీల్, సీపీఐ అంజనేయులు, వై ఎస్ ఆర్ టీపీ అతికుల్ రహమాన్, హమ్ ఆద్మీ పరమేష్ గౌడ్, బీ ఆర్ ఎస్ రామ్ గోపాల్, బహుజన సమాజ వాది పార్టీ సవారన్న, తిరుపాల్, సీ. సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు .



సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి విద్యుత్ సక్రమంగా సరఫరా చేయకపోవడంతో వేసుకున్న పంటలు వేరుశనగ, మిరప, పత్తి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ధర్నా చేస్తున్నామన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్లను విద్యుత్ సక్రమంగా ఎందుకు రావడం లేదని అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ కరెంటు ఇస్తామని సమావేశంలో చెప్తున్నారు.. కానీ ఇక్కడ మాత్రం కనీసం 10 గంటల విద్యుత్ కూడా రావడంలేదని రైతులు వాపోయారు. ఇలాగే విద్యుత్ సరఫరా కొనసాగితే వేసుకున్న పంటలు పూర్తిగా ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు మాచర్ల సబ్‌స్టేషన్కు వచ్చి రైతులకు సముదాయించడంతో ఎక్కడివారక్కడ వెళ్లిపోయారు.

నేటి నుంచి శిక్షణ

ఉండవల్లి : జోగులమ్మ గద్వాల జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ఉన్నతి ద్వారా గురువారం శిక్షణ ఇస్తున్నట్లు ఏపీవోస్ శంకర్ నాయక్ తెలిపారు.ఉండవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఉపాధి హామీలో పనిచేసే వంద రోజులు పూర్తి చేసిన కూలీలను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒక్కరికే అవకాశం దక్కుతుందని, 2013-14 సంవత్సరంలో 20, 21 సంవత్సరంలో పనిచేసిన కూలీల మాత్రం ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన కూలీలను కృషి విజ్ఞాన కేంద్రంలోని వనపర్తి లో వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో 15 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం వారికి ఉద్యోగ అవకాశాలు ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలనే కోరారు.

పత్యేక అవసరాల విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

ధన్వాడ : మండలకేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు ఏఎల్ఐఎంసీఓ ఉపకరణాలను రమేష్ శెట్టి కాంప్లెక్స్ జీహెచ్ఎం పంపిణీ చేశారు. ఈ సందర్భం అయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జరిగే ఫిజియోతెరఫీ శిబిరానికి హాజరైన వికలాంగ పిల్లలలోని ఆరోగ్యంలో మార్పు తీసుకోరవాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిదంగా ఉపకరణాలను వికలాంగ పిల్లలు సరిగ్గా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే బాల్‌రాజ్ ప్రదానోపాధ్యాయులు సంత బజార్ ధన్వాడ, మాసన్న రాఘవేందర్ నాయుడు , వెంకట్రాములు , వికలాంగ పిల్లలు తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే రైతన్నల ధర్నా



గట్టు : మండలంలోని మిట్టదొడ్డి స్టేజి సమీపంలో గత మూడు నెలలుగా కంకర వేసి వదిలిపెట్టడంతో రైతులు వేసుకున్న పంటలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదనతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ ప్రాంత రైతులు రోడ్డుపై రోజుకి వేల సంఖ్యలో వాహ నాలు తిరుగుతుంటే ఆ దుమ్ముతో పంటలు పండక తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్రాష్ట్ర ప్రధాన రహదారి మరమతులను స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో ఎలాంటి వాహనాలను ఈ ప్రధాన రహదారిపై తిరగనివ్వమని మిట్టదొడ్డి, ముచ్చోన్పల్లి, చాగదోన గ్రామాల రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నవంబర్ 30 వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ వచ్చినందున ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అనుసరించి పోలీస్ అధికారులు విధులు నిర్వహించాలని , ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీ గా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని ఎస్పీ కె. సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అనుసరించి పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియ మాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ.. శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు లు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవే క్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచి ంచారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని , సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన గ్రామాల్లో తరచూ సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. రోజు పోలీస్ స్టేషన్‌ల పరిదిలో వాహనాల తనిఖీలు నిర్వహించి 50 వేల కన్న పై నున్న నగదు, గోల్డ్, ఇతర వస్తువులను సీజ్ చేసి జిల్లా ఎన్నికల కమిటీకి అప్పగించాలని అన్నారు . అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు.చెక్ పోస్టు ల వద్ద, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడి నప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధా నాల పై తగు సూచనలు చేశారు. ఎస్ఎస్‌టీ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్టీ టీమ్ లు విధులలో ఉండే అధికా రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికా రులకు వివరించారు . పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలిపారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుట పై పలు సూచనలు చేశారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రచార వాహనాలకు, ఎన్నికల ర్యాలీలకు, సభలకు అనుమతులు ఇచ్చుట పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను పేర్కొన్నారు.లాంగ్ పెండింగ్ లో ఉన్న ఎన్‌బీడ బ్ల్యూను త్వరగా సర్వ్ చేయాలనీ ఎస్పీ పోలీస్ అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి , డీఎస్పీ పీ. వేంకటేశ్వర్లు, ఎస్బీ ఇన్స్పెక్టర్ శివ కుమార్ , డీసీ ఆర్బి ఇన్స్పెక్టర్ రామ స్వామి , సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, గద్వాల్ , ఆలంపూర్, శాంతి నగర్ సీ.ఐ లు శ్రీనివాస్, రాజు, శివ శంకర్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సై లు, ఐటీ, డీసీ ఆర్బీ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ధరూర్ : కేటీదొడ్డి మండలంలోని సుల్తాన్ పురం గ్రామ సర్పంచ్ రాజు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

విశ్వరూప మహాపాదయాత్రలో .. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు



ధరూర్ : కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న అలంపూర్ నుంచి హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ఐదోవ రోజు కొనసాగింది. మాదిగల విశ్వరూప మహా పాదయాత్రలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొని ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్ ఆదేశా నుసారం ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో యువత మేల్కొని ఉద్యమంలో పాల్గొనాలని, ఈ పోరాటం ముందుకు సాగాలని విద్యార్థి సంఘం అధ్యక్షుడు వెంకటేష్ కోరారు.

అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన : ఎస్పీ



నారాయణపేటటౌన్ : జిల్లాలోని వివిధ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన 197 మంది అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు ఒరిజినల్ , తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన అభ్యర్థులు ఆన్లైన్లో అటేస్టేషన్ ఫారం తీసుకొని టీఎస్ఎల్ పీఆర్బీ వెబ్సైట్ లో అభ్యర్థుల లాగిన్లో వెబ్ టెంప్లేట్ రూపంలో ఈ ఫామ్ అందుబాటులో ఉంటాయని డిజిటల్గా పూర్తి చేసి మూడు సెట్లు ఏ 4 సైజ్ పేపర్ పై ప్రింట్ తీసుకొని అభ్యర్థులు సంతకాలు చేసి రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు అతికించి, ఈ ఫామ్, సర్టిఫికెట్స్ జిరాక్స్లపై గెజిటెడ్ అధికారి తో ధృవీకరణ సంతకం తీసుకోవాలని కోరారు. 12, 13వ తేదీలలో సివిల్, ఏఆర్, టీఎస్ఎస్పీ, ఫైర్, ఎక్సైజ్, ఐటీ , సి, ట్రాన్స్పోర్ట్కు ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో హాజరై పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ 5

సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట

గురువారం 12 అక్టోబర్ 2023

ఎంసీ ఎంసీ సెల్ ప్రారంభం

నారాయణపేటటౌన్ : భారత ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో మీడియా సెంటర్ మరియు ఎంసీ ఎంసీ సెల్ ను కలెక్టర్ ప్రారంబించారు. ఈ సందర్బ ముగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చే శారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఎస్. డీ. సీ. రాజేందర్ గౌడ్ డీపీఆర్ఓ రషీద్, డీ. పీ. ఓ. మురళి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



పిల్లలందరూ చదువుకోవాలి

- చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జీ. నర్సిములు



ఊట్కూర్ : బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండి చదువుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జీ. నర్సింలు అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుకోవడంతో కుటుంబం బాగుపడడంతో పాటు సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. బడిఈడు పిల్లలందరూ బడిలో చదువు కోవాలన్నారు. లింగ వివక్షత, బాల్యవివాహాలను అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించా లన్నారు.. బాలికలపై లింగ వివక్షతను అంతం చేయడంలో సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో పథకాన్ని తీసుకు వచ్చిందన్నారు. క్షీణిస్తున్న పిల్లల లింగ నిష్పత్తి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయ బృందం ప్రేమ కుమారి, షాహిన్, అనిల్ ,రత్నమ్మ, రత్నయ్య ,అశోక్, కౌన్సిలర్ విద్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి : డీటీఎఫ్

మాగనూర్: అక్టోబర్ 15,16,17 వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మాగనూర్ మండలంలోని వడ్వాట్ హైస్కూల్లో పోస్టర్లు, కరపత్రాల విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డీటీఎఫ్ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పడి 25 సంవత్సరాలు ఔతున్నదని, ఈ కాలమంతా డీటీఎఫ్ నిరంతరం విద్యా, ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలపై పోరాడుతునే ఉన్నదని, వివిద సామాజిక సమస్యలపై కూడా డీటీఎఫ్ ప్రభుత్వాలను ప్రశ్నిస్తూనే ఉన్నదన్నారు. విద్యారంగ మౌళిక సమస్యలు మొదలు, పీఆర్సీ, నూతన జాతీయ విద్యా విదానం వరకు విద్యా, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేఖించి ప్రతిపక్షంగా నిలిచిందన్నారు.నిరంతర పోరాటాల మధ్యలోనే డీటీఎఫ్ 25 ఏండ్లుగా పనిచేస్తున్నదన్నారు. దానికి కొనసా గింపుగానే అక్టోబర్ 15,16,17 తేదీల్లో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో (అన్నపూర్ణ గార్డెన్స్) 3 రోజుల పాటు రాష్ట్ర మహాసభలను జరుపుకోనుంది, ఈ సమావేశంలో వివిద రాజకీయార్థిక, విద్యారంగ, మహిళా సమస్యలు, వ్యవసాయ రంగ సమస్యలు, నూతన జాతీయ విద్యావిధానం, కార్పొరేటీకరణ, దళిత, ఆదివాసీ సమస్యలు వంటివాటిపై ఉపన్యాసాలు ఉంటాయని మిత్రులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, ఈ సభలకు హాజరై విజయవంతం చేయగలరని డీటీఎఫ్ గా పిలుపు నిస్తున్నాం, ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర, ప్రదానోపా ధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి ఉపాధ్యాయులు, యూటీఎఫ్ మండల బాద్యుడు వెంకటేష్, విజయశ్రీ, స్వరూప,వరలక్ష్మి, హారిక పాల్గొన్నారు.

నేటి నుంచి పీ వై ఎల్ రాష్ట్ర మహాసభలు

- పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.కాశీనాథ్



నారాయణపేటటౌన్ : ప్రగతిశీల యువజన సంఘం (పీ. వై.ఎల్)రాష్ట్ర 8వ మహాసభలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం నుంచి జరగనున్నాయని పీ వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే. కాశీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఇల్లెందు మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, జయరాజు ప్రముఖ కవి, జస్టిస్ చంద్రకుమార్ హైకోర్టు రిటైర్డ్ జడ్జీ తెలంగాణ, చంద్ర అరుణ , పీఓడబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఎం. హనుమేష్ చారి పీ వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, చిన్న చంద్రన్న ప్రజాపంథా జిల్లా కార్యదర్శి, కేఎస్ ప్రదీప్ పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తపల్లి రవి ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి, వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు అరుణోదయ కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ర్యాలీ బహిరంగ సభ, ర్యాలీలో రెడ్ షర్టు కవాతు, అరుణోదయ కళాకారుల డప్పుల దరువు ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి యువ ప్రతినిధులు మహాసభలకు హాజరవుతారని పేర్కొన్నారు.ఈ మహాసభలు రెండు రోజులపాటు 12,13 జరుగుతాయని సూచించారు. భారతదేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, యువకుల కర్తవ్యాలు, దేశంలో రాష్ట్రంలో యువకుల ఉద్యోగ ఉపాధి పరిస్థితి, తదితర అంశాలపై చర్చ ఉంటుందని అన్నారు. గత అనుభవాలను నెమరు వేసుకొని భవిష్యత్తు కార్యాచరణ మహాసభల్లో రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాసభలను యువకులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పంపిణీ కి సిద్ధంగా ..

గుర్రపు శనగ విత్తనాలు

ఊట్కూర్ : గుర్రపు శనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ ఏవో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల రైతులు, ఆగ్రో రైతు సేవ కేంద్రం,ఊట్కూర్ లో పంపిణీ కి సిద్ధంగా 120 బస్తాలు గుర్రపు శనగలు విత్తనాలు ఉన్నాయన్నారు జేజి-11 రకం 25 కేజీ బస్తా ధర 1875రూపాయలు ఉందన్నారు కావలసిన రైతులు ఊట్కూర్ లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం లో, విత్తనాలు తీసుకోవాలని ఆయన సూచించారు .

ఎన్నికల నియమావళిని ..
పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నియామవళి అమలు, విధివిధానాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన, నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఎన్నికల విధుల్లో పనిచేసే అధికారులు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘనకు పాల్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడల పై ఉన్న వ్రాతలను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పార్టీలు గానీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గాని అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనను పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల వారికీ కలెక్టర్ పలు సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రభుత్వ స్థలాలు లేదా భవనాలపై వాల్ పెయింటింగ్, ఎన్నికల ప్రయోజనం కోసం రాయడం నిషేధమని, ప్రైవేట్ భవనాలు లేదా స్థలాలపై వాల్ పెయింటింగ్, ఎన్నికల కోసం రాయడం వంటివి చేస్తే భవన యజమానుల అనుమతి తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియచేశారు. వాల్ పెయింటింగ్కు సంబంధించి ప్రైవేట్ భవన యజమానుల నుండి ఏదైనా కంప్లైంట్ వస్తే, అనుమతి లేకుండా వ్రాసిన రాజకీయ పార్టీలపై చట్టరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రాబోయే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023లో ఎన్నికల ఖర్చు గరిష్ట పరిమితిని 40 లక్షలుగా నిర్ణయించినట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను క్రాస్ చెక్ చేయడానికి కలెక్టర్ పంపవలసిందిగా అభ్యర్థించారు. వ్యయం ,తనిఖీ , వ్యత్యాసాలు, వ్యయ అంశాల జాబితా జాబితాలో పేర్కొన్న ధర ప్రకారం ఖర్చులను తనిఖీ చేయడానికి మరియు సిద్ధం చేయడానికి , షాడో రిజిస్టర్ను నిర్వహించడానికి వారికి తెలియజేయబడుతుందని అన్నారు. ఇంకా, సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచారంలో వివిధ అనుమతుల కోసం పార్టీలు దరఖాస్తు చేసుకోవచ్చుని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇది దరఖాస్తు, ప్రాసెసింగ్, మంజూరు ,పర్యవేక్షణ అనుమతులను అందిస్తుందని, సమావేశాల కోసం ర్యాలీల కోసం వాహనాల కోసం తాత్కాలిక ఎన్నికల కార్యాలయం కోసం లౌడ్ స్పీకర్ల కోసం, హెలికాప్టర్లు, హెలిప్యాడ్ల కోసం ఈ వ్యవస్థ ప్రతి సబ్-డివిజన్లో ప్రతి ఆర్ఓ పరిధిలో ఉంటుందని అన్నారు. అప్లికేషన్ వివరంగా , పూర్తి ఆకృతిలో చేయాలి, తద్వారా ఖర్చు గణన సులభమవుతుందని పేర్కొన్నారు. హైటెక్ డిజిటల్ ఎన్నికల ప్రకటన మరియు ఎల్ ఈ డీ స్క్రీన్ స్థిరంగా ఉండేలా ప్రామాణిక రేట్లు వర్తించబడతాయని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను పాటించాలని అన్నారు. కోడ్కు సంబంధించిన ఏవైనా వ్యత్యాసాలు, అటువంటి వ్యక్తి రాజకీయ పార్టీలపై తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ సమావేశంలో వ్యయ నోడల్ అధికారి కోదండరాములు , కాంగ్రెస్ నుంచి సలీం, టీడీపీ నుంచి వినయ మిత్ర , సీపీఎం వెంకట్రాంరెడ్డి , బీజేపీ రఘురామయ్య, బీఆర్ఎస్ సుదర్శన్ రెడ్డి , ఎండీ అబ్దుల్ ఖాదర్ , ఎంఐఎం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా జరగడానికి ఏర్పాటు చేసిన వివిధ బృందాల సభ్యులు ఎన్నికల విధులపై స్పష్టమైన అవగాహనను కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీడియో సర్వైలెన్, టీం వీడియో వ్యూయింగ్ టీం, ఎక్సపెన్డిచర్ నోడల్ ఆఫీసర్, ఎం.సీసీ. నోడల్ ఆఫీసర్, బృందాలకు విధులపై అవగాహనన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు, ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి కోడ్ ముగిసే వరకు ఎన్నికల సంఘం ఆదేశాలను స్పష్టంగా పాటించాలని సూచించారు. ఎక్కడ ఎ సంఘటన జరిగిన వాటిపై వెంటనే స్పందించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలు, గోడప్రతుల, వాల్ రైటింగ్ లను తొలగించాలని అన్నారు. సీ-విజిల్ యాప్ లను ప్రతి ఒక్కరూ రిజిష్టర్ చేసుకోని వాటిద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాల్సి ఉంటుందని అన్నారు. వివిధ టీంలలో నియమించిన వారందరికీ ఐడీ కార్డులను జారీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా వాహనాలను సమకూర్చడం జరుగుతుందన్నారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరూ కూడ రూ.50 వేలకు పైబడి నగదుతో ప్రయయాణం చేయకూడదని, ఎవరైన నగదుతో ప్రయాణం చేస్తూ పట్టుబడితే వాటిని సీజ్ చేయడం జరుగుతందని తెలిపారు. ఎక్కడైన పొలిటికల్ సమావేశం జరిగినట్లయితే దానిని వీడియో రికార్డు చేయించి దానిని పోలిటికల్ పార్టీ ఖర్చుగా భావించి నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో తనిఖీని చేయడం ఇబ్బందులు కలిగే సందర్బాలలో పై అధికారులు దృష్టికి తీసుకు వచ్చినట్లయితే బందోబస్తును సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఏరోజు కా రోజు సంబంధిత బృందాలు నివేదికలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. షాడో రిజిస్టర్ పెట్టాలని, సర్వేలైన్ టీం రికార్డ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి రాజేందర్ గౌడ్, డిపిఓ, కోఆపరేటివ్ అధికారి, నోడల్ అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ

నారాయణపేట టౌన్ : అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కు సంబంధించిన అధికారులు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తో పాటు డీ.ఎస్.పీ కే.సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఎస్పీ మాట్లాడుతు బాలికల యొక్క హక్కులు వారి యొక్క అభివృద్ధి, వారికి పూర్తిగా స్వేచ్ఛ, స్వతంత్రం కల్పించినప్పుడే వారు పురుషులతో సమానంగా రాణిస్తారని, నేటి సమాజంలో పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అందుకు బాలికలు చదువుపై శ్రద్ధ కనబర్చి బాగా చదువుకోవాలని చదువు వల్లనే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎస్పీ తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



క్రిష్ణా : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళ పోలింగ్ శాతం పెంపు దిశగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. దీంట్లో భాగంగా మండల కేంద్రంలో బుధవారం మహిళా సంఘాలతో ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళ ఓటు హక్కును జాగ్రత్తగా నియోగించుకోవాలని తమ తమ గ్రామాల మహిళలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యశోదమ్మ, ఆయా గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, వివోలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ పాదయాత్రకు సంఘీభావం

ఇటిక్యాల : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్రకు ఆరవ రోజు సంఘీభావంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ బుధవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి దగ్గర కాంగ్రెస్ పార్టీ పక్షాన అలంపూర్ కాంగ్రెస్ శ్రేనులతో కలిసి మందకృష్ణ మాదిగ పాద యాత్ర కు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా బీచుపల్లి దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ మాదిగలను మోసం చేసిందని బీజేపీపై విమర్శలు గుప్పించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎస్సీ వర్గీకరణకు తమ పార్టీ పక్షాన కట్టుబడి ఉన్నామని, మాదిగ బిడ్డగా సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగిందన్నారు. పాదయాత్రలో బీచుపల్లి నుంచి రంగాపురం వరకు పాల్గొన్నారు. రాబోయే శీతాకాల పార్లమెంటు సభల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఆశిస్తూ మంద కృష్ణ వెంట సంపత్ కుమార్ కాంగ్రెస్ శ్రేణులతో నడిచారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత, అలంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జోగుల రవి, అలంపూర్ కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాలకు సంబంధించిన అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం





నారాయణపేటటౌన్ : అంతర్జాతీయ బాలిక దినోత్సవంను జిల్లా కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ జకియ సుల్తాన హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంటికి రూపం ఇంటి దీపం మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం అని అన్నారు. అమ్మ కావాలి, భార్య కావాలి, సోదరి కావాలి, కూతురు ఎందుకు వద్దు అని తెలుపుతూ బాలికల హక్కులు, భద్రతపై దేశానికి విద్యార్థులే రేపటి పౌరులు ముందడుగులో ఉండాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి హెూదాలో ఉండాలని అమ్మాయిలు ఉన్నత విద్యను అభ్యసించడానికి చాలా కష్టపడాలన్నారు. కష్టపడి చదివితేనే మంచి హెూ దాలో ఉంటారని తెలిపారు. సమాజంలో స్త్రీ పాత్ర చాలా కీలకమని పెళ్లి విషయంలో అన్ని ఆలోచించి ముందడుగు వేయాలని సూచించారు. బాలలు, మహిళలు, యువత, నిరక్షరాస్యులను మభ్య పెట్టి హింసలకు గురిచేసే ప్రమాదం ఉందని, ఇలాంటి వాటికి పాల్పడేవారిపై వెంబడే టోల్ ఫ్రీ 1098 నెంబర్ సంప్రదించితే తగిన చర్యలు తీసుకుంటారని, చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి వుండాలని అన్నారు. బాల్యవివాహాలు, మూడునమ్మకలు, సైబర్ నేరాలు, బాలకార్మిక సమస్య పై అవగాహన కల్పించారు. వివాహ వయస్సు వచ్చాకనే

పెండ్లిళ్లు చేసుకోవాలని, విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువకుల చేతిలో మోసపోకూ డదని పలు చట్టాల గురించి వివరించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి సురేష్ ,నందునమాజీ అడ్వకేట్, లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సల్స్ లక్ష్మిపతి గౌడ్, దత్తాత్రేయ, నాగేశ్వరి, కానిస్టేబుల్ అబ్దుల్, పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ, అన్నమ్మ, రూపిక, రమాకాంత్, కృష్ణ, సుకన్య, పద్మావతమ్మ, చిన్నయ్య,అయ్యప్ప, నారా యణ, ఆశప్ప, బాలరాజు, ప్రిన్సిపాల్ శ్వేతాజ, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా
పార్టీ జెండావిష్కరణ

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి ఒదిగేల శ్రీనివాస్లి
- మరికల్ ఉపతాసిల్దార్ లతా రెడ్డికి వినతి పత్రంలి
- బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ బొదిగెలి శ్రీనివాస్

మరికల్: మండలంలోని బుధవారం ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘించి పార్టీ జెండావిష్కరణలు ఎట్లా చేస్తారని , నారాయణ పేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిపై కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జ్ బొదిగెలి శ్రీనివాస్ మరికల్ తహశీల్దార్ కార్యాలయంలో దీప్తి తాసిల్దార్ లతా రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది లతా రెడ్డి మాట్లాడుతూ పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాలు అధికార పార్టీ ఎమ్మెల్యేకు వర్తించవా? అని ప్రశ్నించారు.మరికల్, ధన్వాడ మండలాల వ్యాప్త ంగా 10 గ్రామాలలో పార్టీ పథకాల పేరుతో నిబంధనలు ఉల్లం ఘనలకు, పాల్పడి జెండా కార్యక్రమాలు చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.తక్షణమే ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోకుంటే ఎన్నికల కమీషన్ ఫిర్యాదు చేస్తామని అన్నారు.

